హదీసు 2 الحديث

# దీన్ (దైవ ధర్మము) స్థాయి

عَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ (رَضِيَ اللَّهُ عَنْهُ) قَالَ: « بَيْنَمَا نَحْنُ جُلُوسٌ عِنْدَ رَسُولِ اللَّهِ (صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ) ذَاتَ يَوْمٍ، إِذْ طَلَعَ عَلَيْنَا رَجُلٌ شَدِيدُ بَيَاضِ الثِّيَابِ، شَدِيدُ سَوَادِ الشَّعْرِ، لَا يُرَى عَلَيْهِ أَثَرُ السَّفَرِ، وَلَا يَعْرِفُهُ مِنَّا أَحَدٌ. حَتَّى جَلَسَ إِلَى النَّبِيِّ (صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ). فَأَسْنَدَ رُكْبَتَيْهِ إِلَى رُكْبَتَيْهِ، وَوَضَعَ كَفَّيْهِ عَلَى فَخِذَيْهِ، وَقَالَ: يَا مُحَمَّدُ أَخْبِرْنِي عَنْ الْإِسْلَامِ. فَقَالَ رَسُولُ اللَّهِ (صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ) الْإِسْلَامُ أَنْ تَشْهَدَ أَنْ لَا إِلَهَ إِلَّا اللَّهُ وَأَنَّ مُحَمَّدًا رَسُولُ اللَّهِ، وَتُقِيمَ الصَّلَاةَ، وَتُؤْتِيَ الزَّكَاةَ، وَتَصُومَ رَمَضَانَ، وَتَحُجَّ الْبَيْتَ إِنْ اسْتَطَعْتَ إِلَيْهِ سَبِيلًا. قَالَ: صَدَقْت . قَالَ فَعَجِبْنَا لَهُ يَسْأَلُهُ وَيُصَدِّقُهُ! قَالَ: فَأَخْبِرْنِي عَنْ الْإِيمَانِ. قَالَ: أَنْ تُؤْمِنَ بِاللَّهِ وَمَلَائِكَتِهِ وَكُتُبِهِ وَرُسُلِهِ وَالْيَوْمِ الْآخِرِ، وَتُؤْمِنَ بِالْقَدَرِ خَيْرِهِ وَشَرِّهِ. قَالَ: صَدَقْت. قَالَ: فَأَخْبِرْنِي عَنْ الْإِحْسَانِ. قَالَ: أَنْ تَعْبُدَ اللَّهَ كَأَنَّك تَرَاهُ، فَإِنْ لَمْ تَكُنْ تَرَاهُ فَإِنَّهُ يَرَاك. قَالَ: فَأَخْبِرْنِي عَنْ السَّاعَةِ. قَالَ: مَا الْمَسْئُولُ عَنْهَا بِأَعْلَمَ مِنْ السَّائِلِ. قَالَ: فَأَخْبِرْنِي عَنْ أَمَارَاتِهَا؟ قَالَ: أَنْ تَلِدَ الْأَمَةُ رَبَّتَهَا، وَأَنْ تَرَى الْحُفَاةَ الْعُرَاةَ الْعَالَةَ رِعَاءَ الشَّاءِ يَتَطَاوَلُونَ فِي الْبُنْيَانِ. ثُمَّ انْطَلَقَ، فَلَبِثْتُ مَلِيًّا، ثُمَّ قَالَ لِي: يَا عُمَرُ أَتَدْرِي مَنْ السَّائِلُ؟. قُلْتُ: اللَّهُ وَرَسُولُهُ أَعْلَمُ. قَالَ: فَإِنَّهُ جِبْرِيلُ أَتَاكُمْ يُعَلِّمُكُمْ دِينَكُمْ ».

رَوَاهُ مُسْلِمٌ (رقم:٨) .

## పదాల విశ్లేషణ

**بَيْنَمَا 'బైనమా:**

కాలం, ప్రాంతం : ఇందులో ఒక్కసారిగా, అకస్మాత్తుగా అనే అర్థం వుంది.

**طَلَعَ తలఅ:**

(క్రియ) : ఉద్భవించాడు ,వ్యక్తమైయ్యాడు.

**أَثَرُ السَّفَر అసరు స్సఫరి:**

ప్రయాణపు ఆనవాళ్ళు, అంటే ధూళి దుమ్ము, తల జుట్టు చిందరవందరంగా

**اَلْفَخِذُ 'అల్ ఫఖిజు:**

(ఏక), (బహు) 'అల్ అఫ్ఖాజు' اَلْأَفْخَاذُ
తొడ

**اَلْقَدْرُ అల్ ఖద్రు:**

విధిరాత ( మంచిదైన, చెడ్డదైన)

**اَلسَّاعَةُ అస్సాఅతు :**

ప్రళయ దినం

**أَمَارَاتُ అమారాతున్ :**

(బహు), (ఏక) 'అమారతున్' أَمَارَةٌ
చిహ్నాలు

**اَلْأَمَةُ అల్ అమతు :**

(ఏక) : (బహు) 'అల్ ఇమాఉ ' اَلْإِمَاءُ
బానిసరాలు

**رَبَّةٌ రబ్బతున్ :**

(ఏక) : (బహు) 'రిబాబున్' رِبَابٌ
యజమానురాలు

**اَلْحُفَاةُ అల్ హుఫాతు :**

(బహు) : (ఏక) ' అల్ హాఫియు' اَلْحَافِيُ
కాళ్ళలో చెప్పులు లేని వ్యక్తి

**اَلْعُرَاةُ 'అల్ ఉరాతు :**

(బహు) : (ఏక) 'అల్ ఆరియు' اَلْعَارِيُ
శరీరముపై ఎటువంటి వస్త్రము, దుస్తులు లేని వాడు. ఇక్కడ ఉద్దేశం: శరీరముపై ఎటువంటి వస్త్రము లేనివా గొప్పవాడుగా పరిగణించబడుతాడు.

**اَلْعَالَّةُ 'అల్ ఆల్లతు :**

(బహు) : (ఏక) 'అల్ ఆయిలు' اَلْعَائِلُ
పేదవాడు

**يَتَطَاوَلُوْنَ 'యతతావలూన' :**

(క్రియ) : పరస్పరం గర్వించేవారు

**مَلِيًّا మలియ్యాన్ :**

కొద్ది సేపు / చాలా సేపు.

## అనువాదం

హ్జ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (رضي الله عنه) కథనం: "మేము ఒక రోజు దైవ ప్రవక్త (ﷺ) సమక్షంలో కూర్చుని ఉన్నాము. ఇంతలో ఒక వ్యక్తి సమావేశంలోకి వచ్చాడు. అతని వస్త్రాలు తెల్లవిగాను, తల వెంట్రుకలు మిక్కిలి నల్లవిగాను ఉన్నాయి. అతనిపై ప్రయాణపు అలసట (యొక్క ఆనవాళ్ళు) కనబడట్లేదు. పైగా మాలో ఎవరూ అతనిని ఎరుగరు కూడ. చివరికి అతను ప్రవక్త(ﷺ) వద్దకు వచ్చి ఆయన మోకాళ్ళకు తన మోకాళ్ళు ఆనించి, ఆయన చేతులు తొడలపై పెట్టుకొని కూర్చున్నాడు.

ఇంకా ఇలా అడిగాడు. ఓ ముహమ్మద్...! (ﷺ) ఇస్లాం గురించి తెలుపండి?. దానికి దైవ ప్రవక్త (ﷺ) ఇలా సెలవిచ్చారు: " ఇస్లాం అంటే నీవు అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దేవుడు లేడని, ముహమ్మద్ (ﷺ) అల్లాహ్ ప్రవక్త అని సాక్ష్యమిస్తూ నమాజు స్థాపించాలి, 'జకాత్' (ధర్మదానం) చెల్లించాలి, పవిత్ర రమదాన్ మాసపు ఉపవాసాలు పాటించాలి, స్థోమత కల్గివున్నప్పుడు 'హజ్' పవిత్ర కాబా (అల్లాహ్ గృహాన్ని) దర్శించాలి". ఇది విన్న ఆవ్యక్తి అవును మీరు చెప్పింది నిజమే..' అన్నాడు. అతని వాక్యాలకు మేము ఆశ్చర్యపోయాము. తనే ప్రశ్నిస్తున్నాడు తనే ధృవీకరిస్తున్నాడు.

ఆ వ్యక్తి మరలా 'ఈమాన్' గురించి తెల్పండి? అని ప్రశ్నించాడు. దానికి దైవ ప్రవక్త (ﷺ) ఇలా సెలవిచ్చారు: " నీవు అల్లాహ్‌ను ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలను, ప్రళయ దినాన్ని మరియు విధిరాత (మేలైనా చెడైనా) ను విశ్వసించాలి". ఇది విన్న ఆ వ్యక్తి 'అవును మీరు చెప్పింది నిజమే..' అన్నాడు.

ఆ వ్యక్తి మరలా 'ఇహ్సాన్' గురించి తెల్పండి? అని ప్రశ్నించాడు. దానికి దైవ ప్రవక్త (ﷺ) ఇలా సెలవిచ్చారు: " నీవు పరిపూర్ణ మనస్సుతో అల్లాహ్‌ను

చూస్తున్నట్లుగా ఆరాధించు.. ఒకవేళ నీవు ఆయనను చూడక పోయినా ఆయన నిన్ను గమనిస్తూన్నాడని గ్రహించు".

ఆ వ్యక్తి మరలా 'అయితే ప్రళయం గురించి (ఎప్పుడు వస్తుంది) తెల్పండి.? అని ప్రశ్నించాడు. దైవ ప్రవక్త(ﷺ) అన్నారు: "( ప్రళయం ఎప్పుడు వస్తుందనేది) ప్రశ్నించబడే వారికి ప్రశ్నించే వారికంటే ఎక్కువ ఏమి తెలియదు.

ఆ వ్యక్తి మరలా 'అయితే దాని చిహ్నాలను తెల్పండి ? అని అన్నాడు.. దానికి ప్రవక్త (ﷺ) ఇలా సెలవిచ్చారు: " బానిసరాలు తన యజమానిని కంటుంది, చెప్పులు, వస్త్రాలు కూడా లేని (మేకల) కాపరులు పెద్ద పెద్ద భవనాలు నిర్మించడంలో గర్వపడతారు".

హజ్రత్ ఉమర్ (రజి) ఇలా చెప్పారు : (ఈ సంభాషణ తరువాత) ఆ వ్యక్తి వెళ్ళిపోయాడు. నేను కాసేపు (అక్కడే) వున్నాను. అప్పుడు దైవ ప్రవక్త (ﷺ) నాతో ఇలా చెప్పారు: ఓ ఉమర్..! (రజి) ఆ ప్రశ్నికుడు ఎవరో తెలుసా..? 'అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకే బాగా తెలుసు' అని అన్నాను. అప్పుడు ప్రవక్త(ﷺ) "ఆయన 'జిబ్రయీల్' (దైవదూత), మీ ధర్మాన్ని మీకు బోధించటానికి మీ వద్దకు వచ్చారు" అని సెలవిచ్చారు.

---

**పుస్తక సూచనలు**

సహీహ్ ముస్లిం- 8
తెలుగు రియాజుస్సాలిహీన్- పేజి 113, హ60.
(సహీహ్ ముస్లిం, విశ్వాస ప్రకరణం).

## హదీసు ప్రయోజనాలు

1. ప్రవక్త (ﷺ) పద్ధతి, సహాబాల (అనుచరుల) తో మమేకం, ఆయన ఉన్నత శైలికి నిదర్శనం.

2. శిష్యుడు గురువు ఎదుట సంస్కారవంతుడుగా ఉండుట ఉత్తమం. ఎలాగైతే జిబ్రయీల్ (عليه السلام) ప్రవక్త (ﷺ) ముందు కూర్చున్నారో అదే విధముగా కూర్చోనిపూర్తి ధ్యాసతో జ్ఞానార్జన చేయాలి.

3. "లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్ రసూలుల్లాహ్" అనే రెండు సాక్ష్యపు వాక్యాల భాగాలను ప్రవక్త (ﷺ) ఒకే వాక్యంగా పేర్కొన్నారు. ఆరాధన అనేది రెండు విషయాలతో కూడుకున్నది. ఒకటి కేవలం అల్లాహ్ కొరకే అనే చిత్తశుద్ధి ఉండాలి. రెండోది ప్రవక్త (ﷺ) ను అనుసరించి వుండాలి.

   ఇవి **"షహాదతు అన్ లా ఇలాహ ఇల్లల్లాహ్" మరియు "షహాదతు అన్న ముహమ్మదర్ రసూలుల్లాహ్"** అనే వాక్యాలతో వ్యక్తమవుతున్నాయి.

4. "ఇస్లాం" అనేది 5 విషయాలతో కూడుకున్నది. షహాదత్, (అల్లాహ్ తప్ప మరే నిజఆరాధ్య దేవుడు లేడని, ముహమ్మద్ (ﷺ) అల్లాహ్ ప్రవక్త అని సాక్ష్యం ఇవ్వడం). నమాజు స్థాపించడం. 'జకాత్' (ధర్మదానం) చెల్లించడం. పవిత్ర రమదాన్ మాసపు ఉపవాసాలు పాటించడం. **"హజ్"** చేయడం.

5. "ఈమాన్" అనేది 6 విషయాలతో కూడుకున్నది. అల్లాహ్‌ను ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలను, ప్రళయ దినాన్ని మరియు విధిరాత (మేలైనా చెడైనా) ను విశ్వసించడం.

6. "ఇహ్సాన్" కు రెండు స్థాయిలు వున్నాయి : ఒకటి నీవు సంపూర్ణ మనస్సుతో అల్లాహ్‌ను చూస్తున్నట్లుగా ఆరాధించు. ఇది అత్యున్నత స్థాయి. రెండోది 'మురాఖబహ్' ఆయన నిన్ను గమనిస్తున్నాడనే ధ్యాస.

7. మనిషి విద్యాభ్యాసానికై ప్రశ్నించడం తప్పనిసరి. జిబ్రయీల్ (عليه السلام) ప్రవక్త (ﷺ) ను ప్రశ్నించి చూపించినట్లు. మీరు 'నిజమే చెప్పారు' అనేది జిబ్రయీల్ (عليه السلام)

ప్రవక్త (ﷺ) ని ప్రశ్నించినప్పుడు ధార్మిక జ్ఞానము కలిగియున్నారనే దాన్ని సూచిస్తుంది.

8. "ఇస్లాం, ఈమాన్" ఒకే సారి పలకరించినప్పుడు. 'ఇస్లాం' అనేది బాహ్యాపరమైనా విషయాలు, 'ఈమాన్' అనేది అంతర విషయాలు అని స్పష్టమవుతుంది.

9. ప్రళయ దినపు గురించి జ్ఞానము అల్లాహ్ జ్ఞానములోనిది. ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఉపదేశం: **"إِنَّ اللَّهَ عِندَهُ عِلْمُ السَّاعَةِ" سورة لقمان (٣١-٣٤)** (నిస్సందేహంగా ప్రళయ దినపు గురించి జ్ఞానము అల్లాహ్ వద్దనే వుంది). (సూ31:ఆ34.)

10. **'ప్రశ్నించబడే వారికి ప్రశ్నికుడి కంటే ఎక్కువ తెలియదు'** అనే వాక్యముతో తెలియ వచ్చేది ఏమిటంటే **(అల్లాహు ఆలం)** అల్లాహ్‌యే సర్వం తెలిసినవాడు.

11. 'ఇస్లాం, ఈమాన్, ఇహ్సాన్,' అన్నింటిని 'దీన్'(ధర్మం) అని పేర్కోనబడింది. దీనికి ప్రవక్త (స) వాక్యాలు ఆధారం: **"ఈయన 'జిబ్రయీల్' (عليه السلام) మీ వద్దకు 'దీన్' ధార్మిక విద్యను బోదించటానికి వచ్చారు".**

12 దైవదూత రూపందాల్చె శక్తి కలిగివుంటాడు, కనుక జిబ్రయీల్ (عليه السلام) మనిషి రూపములో అక్కడ దర్శనమిచ్చారు.

13. **'వహీ'** దైవవాణి రకాలలో దైవదూత మనిషి రూపములో దర్శనమివ్వడం కూడ ఒకటి.

14. విద్యాభ్యాసాన్ని కోరుకునేవాడు పరిశుభ్రముగా వుండవలెను. అవసరానికి ప్రయాణము కూడ చేయవలెను. వినయ వినమ్రతలు పాటించవలెను. గురువునికీ సమీపముగా వుండవలెను. శిష్యునికి ప్రధానమైన విషయాలతో బోధన ప్రారంభించవలెను.

15. గురువు తన శిష్యులతో వారి జ్ఞానాన్ని పెంపొందించటానికి విభిన్న శైలిని ప్రదర్శించి అనుక్షణం వారు మేలుకువతో ఉత్సాహంగా వుండటానికి కృషి చేయాలి. దీనికి ప్రవక్త (ﷺ) వాక్యాలు ఆధారం: ఓ ఉమర్..! (رضي الله عنه) ఆ ప్రశ్నికుడేవరో తెలుసా..?

16. మంచి ప్రశ్న అనేది జ్ఞానము, బోధన. దీనికి ప్రవక్త (ﷺ) వాక్యాలు ఆధారం: **« أَتَاكُمْ يُعَلِّمُكُمْ دِينَكُمْ »** **"ఆయన మీ ధార్మిక విద్యను మీకు బోధించటానికి వచ్చారు."**

* * *